हैदराबाद सत्याग्रह में अपने प्राणें की आहुति देने वाले आर्य वीरों की पुण्य स्मृति में प्रतिवर्ष सभा के आदेशों की पूर्ति तथा कर्तव्य पालन के उद्धेश्य से इस वर्ष श्रावण शुक्ल पूर्णिमा तदूनुसार शनिवार दिनांक २९ अगस्त २०१५ को प्रत्येक आर्य समाज मन्दिर में सत्याग्रह बलिदान दिवस मनाया जाएगा इसी दिन श्रावणी का पुण्य पर्व है। कार्यक्रम श्रावणी उपाकर्म के साथ मिलकर निम्न प्रकार मनाया जायगा। प्रातः ८.३० बजे आर्य समाज मन्दिर में नगर निवासियों को बड़ी संख्य में आमन्त्रित करके यज्ञादि किये जाएँ। उपाकर्म-कार्यक्रम के पश्चात व्याख्यान आदि का विशेष प्रबन्ध किया जाए तथा उपस्थित सब भद्र पुरुष एवं देविया सम्मिलित रूप से निम्न प्रकार मन्त्रों का पाठ करें।

१. ओ३म् ऋतावान् ऋतजाता ऋकोवृधो घोरासो अनृतद्विषा तेषां वसुम्ने सुच्छर्दिष्टिमे नमः स्याम वे च सुरयः।।
ऋग्वेद ७,६६,१३

२. ओ३म् अग्ने व्रतपते व्रतं चरिष्यामि तच्छकेयं तन्मे राध्यताम्। इदमहमनृतात् सत्यमुपैमि।। यजुर्वेद २, ५

३. ओ३म् इन्द्रं वर्धन्तो अप्तुरः कृण्वन्तो विश्वमार्यम्। अपध्नन्तो अराह्वणः।। ऋग्वेद १,६३,५

४. ओ३म् उपस्थास्ते अनमीवा अयक्ष्या अस्मभ्य सन्तु पृथिवी प्रसूताः। दीर्घ न आयु प्रतिबुध्यमाना वयं तुभ्यं बलहृतः स्याम।।
ऋग्वेद १,६३,५

१. आर्य समाजों के पुरोहित अथवा अन्य कोई वेदज्ञ विद्वान् उपर्युक्त मत्रों का तात्पर्य इन शब्दों में पढ़कर प्रार्थना करायें। जो विद्वान सदा सत्य के मार्ग पर चलते हुए सत्य की निरन्तर वृध्दि और असत्य के विरोध में तत्पर रहते हैं उनके सुखदायक आश्रय से हम सब सदा सुखी रहें और हम भी उनकी तरह मन, वचन और कर्म से पूर्ण सत्यनिष्ठ बनें।

२. हे ज्ञानस्वरूप सब उत्तम संकल्पों और कर्मो के स्वामी परमेश्वर हम भी आज से एक उत्तम व्रत ग्रहण करते हैं जिसको पूर्ण करने की शक्ति आप हमें प्रदान कीजिए जिससे कि उस व्रत को ग्रहण करने से हमारी सब ओर से उन्नति हो। वह व्रत यह है कि असत्य का सर्वथा परित्याग करके हम सत्य को ही आचरण में लावें। आप हमें शक्ति दें ताकि हम अपने जीवन को पूर्ण सत्यमय बना सकें।

३. हे मनुष्यों तुम सब आत्मिक शक्ति तथा उत्तम ऐश्वर्य को बढ़ाते हुए कर्मनिष्ठ बनकर उन्नति में बाधक आलस्य प्रमादादि दुर्गुणों का परित्याग करते हुए सारे संसार को आर्य अर्थात् श्रेष्ठ सदाचारी धर्मात्म बनो और बनाओ।

४. हे प्रिय मातृभूमि हम सब तेरे पुत्र और पुत्रियाँ तेरी सेवा में उपस्थित होते हैं। हम सर्वथा निरोगी, स्वस्थ तथा ज्ञान सम्पन्न होते हुए दीर्घ आयु को प्राप्त हों और तेरी तथा धर्म की रक्षा के लिए आवश्यकता पड़ने पर हम अपने प्राणों की बलि देने को भी तत्पर रहें।

### धर्मवीरों के प्रति श्रद्धांजलि

श्रध्दांजलि अर्पण करते हम, करके उन वीरों का मान।
धार्मिक स्वतन्त्रता पाने को, किया जिन्होंने निज बलिदान।।
परिवारों के सुख को त्यागा, युवक अनेकों वीरों ने।
कष्ट अनेकों सहन किये पर, धर्म न छोड़ा वीरों ने।।
ऐसे सभी धर्मवीरों के, आगे शीष झुकाते हैं।
उनके गुण-कर्मों को हम, निज जीवन में अपनाते हैं।।
अमर रहेगा नाम जगत में, इन वीरों का निश्चय से।
उनका रहेगा नाम जगत में, इन वीरों का निश्चय से।
उनका स्मरण बनाएगा फिर, वीर जाति को निश्चय से।।
करें कृपा प्रभु आर्य जाति में, कोटि-कोटि हों ऐसे वीर।
देश धर्म हित खुशी-खुशी, जो प्राणों को अपने दे वीर।।
जगतपिता को साक्षी रख कर, यही प्रतिज्ञा करते हैं।
इन वीरों के चरण चिह्न पर, चलने का व्रत धरते हैं।।
सर्व शक्तिमय दे बल ऐसा, धीर वीर सब आर्य बने।
पर उपकार परायण निशिदिन, शुभ गुणधारी आर्य बनें।।

### धर्मवीर नामावली

श्यामलालजी, महादेवजी रामाजी श्री परमानन्द।
माधवराव, विष्णु भगवन्ता, श्री स्वामी कल्याणानन्द।।
स्वामी सत्यानन्द महाशय, मलखना श्री वेदप्रकाश।
धर्म प्रकाश, रामनाथजी, पाण्डुरंग, श्री शान्ति प्रकाश।।
पुरुषोत्तमजी ज्ञानी, लक्ष्मणराव, सुनहरा वेंकटराव।
भक्त अरोड़ा, नाथुरामजो, नन्हूसिंह, श्री गोविन्दराव।
मदनसिंहजी, रतिरामजी, शिवचन्द्र, सदाशिव, ताराचन्द्र।
श्रीयुत छोटेलाल, अशर्फीलाल तथा श्री फकीरचन्द।।
माणिकराव, भीमरावजी, महादेवजी, अर्जुनसिंह।
सत्यनारायण, वैजनाथ, ब्रह्मचारी दयानन्द नरसिंह।।
राधाकृष्ण सरीखे निर्भय अमर हुए इन वीरों का।
स्मरण करें विजयोत्सव के दिन सब ही धीरों वीरों का।।

भवदीय

विट्ठलराव आर्य एम.एससी., एलएल.बी.,
प्रधान सभा

हरिकिशन वेदालंकार
मंत्री सभा

आर्य प्रतिनिधि सभा, आ.प्र.-तेलंगाना महर्षि दयानन्द मार्ग, सुलतान बाजार, हैदराबाद - ५०० ०९५

# అసలు మహాత్ముడు

## తొలినాళ్ల కాంగ్రెసు తమాషా

స్వాతంత్ర్యోద్యమంలాగే కాంగ్రెసు చరిత్రనూ గాంధి గారు రంగంలో దిగడానికి ముందు, ఆ తరాత అని రెండుగా విభజించి.. మహాత్ముడి రాకకు ముందు జరిగిందంతా ముఖ్య ఇతిహాసానికి పూర్వరంగం మాత్రమేనని భావించటం పరిపాటి. గాంధీజీ చేతిలో పడటానికి ముందు కాంగ్రెసు సంస్థ ఎలా ఉండేది, ఎలా పని చేసేది అన్న సంగతి స్వాతంత్ర్య యోధుల్లోనే చాలా మందికి సరిగా తెలియదు. పుట్టుక లగాయతు కాంగ్రెసు నడతను దగ్గర నుంచి చూసి, తాము గమనించింది గ్రంథస్థం చేసిన వారు తక్కువ. అందులోనూ మొగమాటం, దాపరికం లేకుండా చేదు నిజాలను కుండబద్దలు కొట్టినట్టు బయటపెట్టిన వారిని ఒక చేతి వేళ్ల మీద లెక్క పెట్టవచ్చు.

> లాహోరు కాంగ్రెసు సెక్రటరీ నన్ను చూసి గబగబ వచ్చాడు. 'ఎలాగూ పది రూపాయలు కట్టావు కదా? అందుకని డెలిగేటు గానూ పేరు రాయించుకో' అని సలహా ఇచ్చాడు. 'అది మోసం; అలా చెయ్యను' అని నేను తిరస్కరించాను. కాని - చిత్రం! నేను రీ దరఖాస్తు పెట్టకుండానే, ఏ కాగితం మీదా సంతకం చేయకుండానే నన్ను డెలిగేటుగా గుర్తిస్తూ ధ్రువీకరణ పత్రం జారీ అయింది.

అలాంటి బహు కొద్ది మందిలో మొట్టమొదట ఎన్నదగినవాడు స్వామి శ్రద్ధానంద.



ఆయన గాంధికంటే పదమూడేళ్ళు పెద్దవాడు. మోహన్‌దాస్ దక్షిణాఫ్రికాలో ప్లీడరు ప్రాక్టీసు చేసుకుంటున్న కాలంలోనే మున్షీరాం (అనంతర కాలంలో ఆయనే స్వామి శ్రద్ధానంద) కాంగ్రెసు కార్యక్రమాల్లో చురుకుగా పాలుపంచుకున్నాడు. గాంధిగారి ప్రత్యేకం అని అందరూ తలపోసే విశిష్ట విధానాలను గాంధికంటే చాలా ముందే ఆయన తలకెత్తుకున్నాడు. ఎవరికివ్వాల్సిన గౌరవం వారికి ఇస్తూనే ఎవరికీ దాసోహం అనకుండా యధార్థవాదిగా నిలబడ్డాడు. కల్లనూ కపటాన్నీ నిర్భయంగా ఎండగడుతూ కాంగ్రెసులో ఏమి జరుగుతున్నదన్న దాని మీద ఆ కాలంలోనే ***'Inside Congress'*** అని గొప్ప పుస్తకం రాశాడు. గాంధి, నెహ్రూలను మాత్రమే కాంగ్రెసు ఇలవేల్పులుగా ఆకాశానికెత్తే సోకాల్డ్ చరిత్ర గ్రంథాల్లో రాసిన దానికి అది పూర్తిగా విరుద్ధం. అందుకేనేమో ఘరానా చరిత్ర గ్రంథాల్లో దాని ఊసు ఎక్కడా ఉండదు. అలాంటి పుస్తకం ఒకటి ఉన్నట్టే చాలామందికి తెలియదు.

మున్షీరాం చూసిన తొలినాళ్ల కాంగ్రెసు ఎలా ఉండేది? ఆయన మాటల్లోనే ఆలకించండి:

జాతీయ స్థాయిలో రాజకీయ సంఘమేదో పెట్టబోతున్నారని 1885 సెప్టెంబరులో కాబోలు విన్నాను. ఎ.ఒ.హ్యూమ్ చొరవతో కొద్దిమంది మేధావులు ఉమేశ్‌చంద్ర బెనర్జీ అధ్యక్షతన ఒకచోట కూడి 'ఇండియన్ నేషనల్ కాంగ్రెసు'ను స్థాపించారు. అప్పట్లో నేను లా చివరి సంవత్సరం కోర్సు చేస్తున్నాను.

కొంతకాలం గడిచాక జలంధర్‌లో కొందరు న్యాయవాదులు కూడి స్థానిక కాంగ్రెసు కమిటీని ఏర్పరిచారు. నన్ను సెక్రటరీని చేశారు. నేను రాత్రంతా చాలా కష్టపడి గ్రామాల్లో పట్నాల్లో కాంగ్రెసు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ఏమి చేయాలన్న దానిపై పెద్ద ప్రణాళిక వేసి మర్నాడు ఉదయమే ఎగ్జిక్యూటివ్ కమిటీ ముందు ఉంచాను. మా వాళ్లు పగలబడి నవ్వారు. 'మహాశయా! ఇది మీ ఆర్య సమాజం కాదు. జనంలోకి వెళ్లటం, వారిని చైతన్యపరచటం లాంటివి ఇక్కడ పనికిరావు. కాంగ్రెసును పెట్టింది రాజకీయ ప్రాపగాండా కోసం. అంతే' అన్నారు. నాకు చిర్రెత్తి కార్యదర్శి పదవికి అక్కడికక్కడే రాజీనామా చేశాను.

1893లో కాంగ్రెసు వార్షిక సభలను లాహోర్‌లో పెట్టాలనుకున్నారు. నా మిత్రుడు ఆహ్వాన సంఘానికి కార్యదర్శి. కాంగ్రెసు అంటే అప్పట్లో చదువుకున్న వారికే పెద్దగా తెలియదు. దాని పేరు చెబితే - అది మనిషా, జంతువా, ఏదైనా వింత వస్తువా అని అడుగుతారు. అందుకని కాస్త కాంగ్రేసు గురించి నలుగురికీ నువ్వు తెలియజెప్పాలి - అని నన్ను అడిగాడు. పంజాబ్‌లో పది పన్నెండు పెద్ద పట్నాల్లో కాంగ్రెసు గురించి నన్ను లెక్చర్లు ఇమ్మన్నారు. నేను సరే అన్నాను.

ఉపన్యాసాల వరసలో మొదటిది అమృత్‌సర్‌లో. 1500 మంది పట్టే పెద్ద హాలును అక్కడ బుక్ చేశారు. ఊరంతా పెద్ద పోస్టర్లు అంటించారు. వేల కరపత్రాలు పంచి పెట్టారు. అంత పెద్ద సభలో నేను మాట్లాడగలనో లేనో అని భయపడుతూ, నేను వెళ్లి చూద్దును గదా..! హాల్‌లో పట్టుమని పదిమంది కూడా లేరు. 'కాసేపు ఆగుదాం. అందరూ వచ్చేస్తున్నారు' అన్నాడు కార్యదర్శి. కాని ఎంతసేపు ఆగినా మొత్తం సభికుల సంఖ్య వేదిక మీద ఉన్నవారితో కలిపినా 60 దాటలేదు. అందులో నా వెంబడి, నా కోసం వచ్చిన ఆర్య సమాజం వాళ్లే 30 మంది ఉన్నారు.

మూడు రోజుల తరవాత 'ట్రిబ్యూన్' దినపత్రికలో ఆ సభ విశేషాలతో పెద్ద వార్త వచ్చింది. దాన్ని చదివితే నా మతి పోయింది. ఆ రోజు మా సభకు హాలంతా కిటకిటలాడిందట. కుర్చీలు దొరకక చాలామంది నిలబడ్డారట. నా అద్భుత వాగ్ధాటికి సభానదులందరూ ముగ్ధులయ్యారట. పదేపదే చప్పట్లతో సభ దద్దరిల్లిందట.

చదివిన వాడిని 'జాను కాబోలు' అనుకుని గమ్మునుండక 'ఎందుకలా రాశారు. నిజంగా జరిగింది ఇది-' అంటూ ఆ పత్రిక సంపాదకుడికి వివరంగా ఉత్తరం రాశాను. నేను చెప్పిన దాన్ని దయచేసి ప్రచురించమన్నాను. నా వివరణ పత్రికలో అయితే రాలేదు. తరవాత జరగాల్సి వున్న పది సభలకూ నన్ను అక్కర్లేదు పొమ్మన్నారు. నేను మరీ మంచిదనుకున్నాను.

ఆ రోజుల్లో సర్ సయ్యద్ అహమ్మద్ కాంగ్రెసుకు పెద్ద సవాలుగా ఉండేవాడు. ఆయన పోటీ 'లీగ్'ను పెట్టి కాంగ్రెసులోని ముస్లింలను అందులోకి లాగేస్తుండేవాడు. అతడి దెబ్బను కాచుకోవటానికి నేను పనికిరానని గ్రహించాక కాంగ్రెసు పెద్దలు ఒక ముస్లిం ప్లీడరును పట్టుకున్నారు. లాహోర్

కాంగ్రెసుకు ముస్లిం డెలిగేట్లను సమీకరించడానికి అతడి తంటాలు అతడు పడ్డాడు.

జాతీయ కాంగ్రెసు వార్షిక సభలకు పత్రికల్లో ప్రచారం దేశమంతటా అదిరిపోయింది. ప్రతి రాష్ట్రం నుంచి ప్రతి జిల్లా నుంచి క్రమపద్ధతిన ఎన్నికైన డెలిగేట్లు అక్కడ చేరి ముఖ్యమైన జాతీయ సమస్యలను సమగ్రంగా చర్చించేవారు అని పత్రికలు చదివిన వాళ్లు అనుకునేవారు. అసలు సంగతి వేరు. లాహోర్ కాంగ్రెసు సందర్భంలో దాన్ని నేను దగ్గర నుంచి గమనించాను.

డెలిగేట్ల ఎన్నిక గొప్ప తతంగం! స్థానిక కాంగ్రెసు సెక్రటరీ సర్వసభ్య సమావేశాన్ని పిలిచాడు. అతికష్టం మీద ఓ ఇరవై మంది దానికి హాజరయ్యారు. ఎవరికి తోచిన పేర్లు వారు జోడించి, ఓ 41 మంది పెద్ద మనుషుల జాబితా తయారుచేశారు. సమావేశంలో వారిని కాంగ్రెసు మహాసభకు డెలిగేట్లుగా ఎన్నుకున్నట్టు పత్రికా ప్రకటన జారీ అయింది.

అలా ఎన్నుకోబడిన 41 మందిలో నేనూ ఒక డెలిగేటును. తీరా బయలుదేరే సమయానికి 41 మందిలో బహుకొద్ది మంది మినహా ఎవరూ జాడలేరు. లాహోర్ రైలు చిక్కడానికి ఎవరెవరో జలంధర్ రైల్వేస్టేషనుకు వచ్చారు. మా సెక్రటరీ వారి వెంటపడ్డాడు. 'ఎలాగూ లాహోర్ వెళుతున్నాం కదా. కాంగ్రెసు మహాసభలకు కూడా హాజరవకూడదా? మీరు సరే అంటే మిమ్మల్ని డెలిగేట్లుగా ప్రకటిస్తాం' అని బతిమిలాడాడు. ఒప్పుకున్న వాళ్లు అదనంగా జాబితాకెక్కారు. ఇలా మహాసభలు మొదలయ్యేంతవరకూ లిస్టులో కొత్త పేర్లు వీలైనకాడికి ఎక్కుతూనే ఉన్నాయి.

నేను మహాసభ ఆరంభానికి రెండు రోజుల ముందే లాహోర్ చేరాను. మర్నాడు సాయంత్రం స్నేహితులతో కలిసి సభాస్థలానికి వెళ్లాను. ఆహ్వాన సంఘానికి కార్యదర్శి అయిన నా మిత్రుడు దిగులుగా ఉన్నాడు. ఎందుకని అడిగతే డెలిగేట్ల నమోదు చాలా మందకొడిగా సాగుతున్నది. చివరికి ఎంత మంది [illegible]డుతారో అర్థం కావటం లేదు- అన్నాడు.

ఆ సమస్యకూ ఒక ఉపాయం కనిపెట్టారు. నగరంలోని ముస్లిం మతబోధకుల్లో ఎంతమంది దొరికితే అంత మందినీ కాంగ్రెసు డెలిగేట్లు అని పేరు పెట్టి పట్టుకొచ్చారు. రూల్సు ప్రకారం ప్రతి డెలిగేటూ పది రూపాయల రుసుము, భోజన ఖర్చుల కింద మరో పది రూపాయలు చెల్లించాలి. అవేవీ అడక్కుండానే వాళ్లను డెలిగేట్లుగా పంపించమని నిర్వాహకులు నాకు చెప్పారు. డెలిగేట్లు నమోదు వ్యవహారాన్ని నేను చూస్తున్నాను. సెక్రటరీ వచ్చి చెబితే తప్ప అలా కుదరదని నేను ఖండితంగా చెప్పాను. 'అలాంటివేం అడక్కు. ముందు పని కానివ్వమ'ని సెక్రటరీ వచ్చి చెప్పాడు. దమ్మిడీ రుసుము కట్టకుండా, మహాసభల్లోనూ ఏమంత పాల్గొనకుండా, ఆ వచ్చిన వాళ్లు ఎక్కువ సమయం భోజనశాలలోనే గడిపారు. ఈ పోకడలన్నీ చూశాక నాకు కాంగ్రెసు అంటే విరక్తి పుట్టింది. ఆరేళ్లపాటు కాంగ్రెసుకు దూరంగా ఉండి, నా సమయమంతా ఆర్య సమాజ్‌కే వెచ్చించాను. దయానంద స్వామి బోధలకు అనుగుణంగా వైదిక పద్ధతిలో గురుకులాన్ని స్థాపించాలని నిర్ణయం అయ్యాక, నేను పూర్తిగా ఆ పనిలో నిమగ్నమయ్యాను. గురుకుల్ భావనను ప్రచారం చేస్తూ, విరాళాలను సేకరిస్తూ ఉత్తర భారతమంతా నేను తిరుగుతూండగా 1999 డిసెంబరులో కాంగ్రెసు కాంగ్రెసు వార్షిక మహాసభలు లక్నోలో జరగనున్నట్టు తెలిసింది. గురుకుల్ సందేశాన్ని దేశమంతటికీ చేరవేయడానికి అది మంచి అవకాశమని తలచి నేను అక్కడికి చేరాను.

అప్పటికి రూల్సు మారాయి. డెలిగేట్ల రుసుము పది రూపాయలు.వారికి బస, భోజన సదుపాయం ఉచితం. డెలిగేట్లు కాకుండా సభలను చూడవచ్చిన వారి వద్ద మాత్రం ఆహారం, బస వగైరా ఖర్చుల కింద పది రూపాయలు వసూలు చేసేవారు. నేను డెలిగేటును కాదు. కాబట్టి గెస్టు చార్జిల కింద పది రూపాయలు కట్టాను. అంతలో లాహోరు కాంగ్రెసు సెక్రటరీ నన్ను చూసి గబగబ వచ్చాడు. 'ఎలాగూ పది రూపాయలు కట్టావు కదా? అందుకని డెలిగేటుగానూ పేరు రాయించుకో' అని సలహా ఇచ్చాడు. 'అది మోసం; అలా చెయ్యను' అని నేను తిరస్కరించాను. కాని - చిత్రం! నేను రీ దరఖాస్తూ పెట్టకుండానే, ఏ కాగితం మీదా సంతకం చేయకుండానే నన్ను డెలిగేటుగా గుర్తిస్తూ ధ్రువీకరణ పత్రం జారీ అయింది. ఇదెక్కడి గోల అని నేను అనుకుంటూండగా బాబు గంగాప్రసాద్ వర్మ నన్ను గుర్తు పట్టి మహాసభ వేదిక మీదికి నన్ను రెక్కపుచ్చుకు లాక్కెళ్లాడు.

పై నుంచి చూస్తే ఇంకో వింత కనిపించింది. 1893 లాహోర్ కాంగ్రెసుతో పోలిస్తే ముస్లిం డెలిగేట్ల సంఖ్య నాలుగింతలు పెరిగింది. వారందరూ ముతక బట్టల మీద బంగారు, వెండి జలతారు ఉన్న పట్టు &ంగరఖాలు వేసుకుని ఉన్నారు. మెల్లిగా వాకబు చేస్తే తెలిసింది. లక్నోలోని సంపన్న హిందువులు 'కాంగ్రెసు తమాషా' కోసం వాటిని కుట్టించి పంచారట. మొత్తం ముస్లిం డెలిగేట్ల సంఖ్య 433. వారిలో 30 మంది మాత్రమే

**పై నుంచి చూస్తే ఇంకో వింత కనిపించింది. 1893 లాహోర్ కాంగ్రెసుతో పోలిస్తే ముస్లిం డెలిగేట్ల సంఖ్య నాలుగింతలు పెరిగింది. వారందరూ ముతక బట్టల మీద బంగారు, వెండి జలతారు ఉన్న పట్టు అంగరఖాలు వేసుకుని ఉన్నారు. మెల్లిగా వాకబు చేస్తే తెలిసింది. లక్నోలోని సంపన్న హిందువులు 'కాంగ్రెసు తమాషా' కోసం వాటిని కుట్టించి పంచారట. మొత్తం ముస్లిం డెలిగేట్ల సంఖ్య 433. వారిలో 30 మంది మాత్రమే బయటి నుంచి వచ్చారు.**

బయటి నుంచి వచ్చారు. మిగతా అందరూ లక్నోవాళ్లే. వారిని కూడా ప్రతినిధి రుసుము, బస, భోజనం చార్జి ఏమీ లేకుండా తేరగా పట్టుకొచ్చారు.

సర్ సయ్యద్ అహమ్మద్ ఎంతగా వెనక్కి లాగినా లక్ష్యపెట్టకుండా మహమ్మదీయులు పెద్ద సంఖ్యలో కాంగ్రెసు సభలకు హాజరయ్యారని ప్రపంచానికి చాటటానికి నిర్వాహకులు చాలా ప్రయాసపడ్డారు. ఉర్దూలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరచడానికి లేచిన ప్రతివాడూ 'హజరత్! నేను మహమ్మదీయ డెలిగేటును' అని మొదలెడతాడు. వెంటనే హిందువులు దిక్కులది రేట్టు చప్పట్లు కొడతారు.

ఈ 'ప్రదర్శన' నడుస్తూండగా లోకమాన్య తిలక్ సభాస్థలంలోకి డెలిగేటుగా ప్రవేశించాడు. మామూలుగా బొంబాయి డెలిగేట్ల సరసన కూచోబోతుండగా ఎవరో ఆయనను గమనించి, వేదిక మీదికి రమ్మని సైగ చేశారు. జైలు నుంచి అప్పుడే విడుదలైన మహా నాయకుడిని గుర్తుపట్టి సభలోని వారు, వేదిక మీది వారు దాదాపు అందరూ దిగ్గున లేచారు. కరడుగట్టిన మితవాదులు, మతవాదులు కొందరు మాత్రమే కూచుని ఉన్నారు. ఈ తీవ్రవాది ఎందుకు దాపురించాడు, ఏమి కొంప ముంచుతాడో అన్న కంగారుతో వారి మొహాలు పాలిపోయాయి. కాని లోకమాన్యుడు తన ఆసనం నుంచి కదలడానికి ససేమిరా ఇష్టపడలేదు. దాంతో సంక్షోభం గడచింది. మితవాదులు తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు. లక్నో కాంగ్రెసులో కాంగ్రెసు వారి నీతి బాహ్యతను బయటపెట్టే సంఘటనలు ఇంకా చాలా జరిగాయి.

మరునటి సంవత్సరం (1900)

లాహోర్‌లో జరిగిన కాంగ్రెస్ వార్షిక మహాసభకు అధ్యక్షత వహించిన నారాయణ చందావర్కర్ ఆ తరవాత కొద్ది కాలానికే బొంబాయి హైకోర్టులో జడ్జి అయ్యాడు. నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షత్వం హైకోర్టు బెంచిలో చేరడానికి రహదారి అని అప్పట్లో అనుకునేవారు.

కాంగ్రెసులో తన అనుభవాలను పూసగుచ్చినట్టు వివరిస్తూ స్వామి శ్రద్ధానంద రాసిన *Inside Congrsess* గ్రంథం (17-34 పేజీలు)లోని విశేషాలకు స్వేచ్ఛానువాదమిది. నేషనల్ కాంగ్రెసు అనేది తెల్లవాళ్లు ఆడించిన రాజకీయ బొమ్మలాట అన్న అనుమానం ఈ పుస్తకం చదివితే రూఢి అవుతుంది.

ఇందులో ఆశ్చర్యపడాల్సింది ఏముంది? తొలి దశలో కాంగ్రెస్ బతుకు అంతేనని అందరూ ఎరిగిందే. గాంధీ మహాత్ముడు అడుగుపెట్టి స్వాతంత్ర్య శంఖం పూరించాకే కాంగ్రెస్ గతి మారింది. అహింసాత్మక స్వాతంత్ర్య మహా పోరాటానికి చోదకశక్తిగా అది చరితార్థమైంది - అని మీరంటారా?

స్వామి శ్రద్ధానంద కూడా మొదట్లో అలాగే అనుకున్నాడు. గాంధీ బోధలను త్రికరణశుద్ధితో నమ్మాడు. అంతదాకా కాంగ్రెసుకు దూరమైనవాడు మహాత్ముని పిలుపునందుకుని జాతీయోద్యమంలోకి దూకాడు. తరవాత ఏమైంది?

## కాల్చండిరా నన్ను!

**'మీ మహాత్మాగాంధికి కొత్తగా ఇంకో విపరీత బుద్ధి పుట్టింది చూశావా?'**

శ్రద్ధానంద వెళ్లీ వెళ్లగానే 'ది రైట్ అనరబుల్' వి.ఎస్. శ్రీనివాస శాస్త్రి అన్న మాట ఇది.

శ్రీనివాస శాస్త్రి సామాన్యుడు కాదు. గొప్ప దేశభక్తుడు. మహా మేధావి. జగమెరిగిన వక్త. గాంధి దక్షిణాఫ్రికాలో తెల్లదొరతనాన్ని కడు విధేయంగా సేవించుకుంటున్న కాలంలోనే భారత జాతీయ కాంగ్రెసు అగ్రశ్రేణి నాయకుల్లో ఒకడుగా పేరు పొందినవాడు. గాంధికి రాజకీయ గురువైన గోపాలకృష్ణ గోఖలే పెట్టిన 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ'కి గాంధిగారు ఇండియా తిరిగొచ్చేటప్పటికే అధ్యక్షుడుగా ఉన్నవాడు. ఆ సొసైటీలో చేర్చుకోవటానికి వెర్రి ఆలోచనల గాంధి ఎంత మాత్రమూ పనికిరాడని మొట్టమొదటి కళాఖండిగా తిరస్కరించినవాడు.

అప్పటికి శ్రీనివాస శాస్త్రి తీంకా ప్రివీ కౌన్సిల్ మెంబరు కాలేదు. ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిలులో మెంబరుగా ఉన్నాడు. ఆ హోదాలోనే, బ్రిటిష్ ప్రభుత్వం దుర్మార్గంగా తెచ్చిపెట్టిన రౌలట్ బిల్లులను చట్టసభలో తీవ్రంగా వ్యతిరేకించాడు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో తెల్లవారి రాక్షస శాసన ప్రతిపాదనలను చీల్చి చెండాడుతూ శ్రీనివాస శాస్త్రి చేసిన అనర్గళ ప్రసంగం యావద్భారతాన్నీ ఉర్రూతలూపింది.

స్వాతంత్ర్య కాంక్షతో భగభగ రగిలిపోతున్న భారత జాతిని ఉక్కు పాదాలతో అనగదొక్కడానికి బ్రిటిష్ పాలకులు తలపెట్టిన రౌలట్ బిల్లుల ప్రకారం.... ప్రభుత్వానికి బ్రిటిష్ పాలకులు తలపెట్టిన రౌలట్ బిల్లుల ప్రకారం.... ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేస్తున్నట్టు అను మానం వస్తే చాలు ఎవరినైనా ఎక్కడైనా ఎంతకాలమైనా నిర్బంధించవచ్చు; ఉన్నచోటి నుంచి వెళ్లగొట్టవచ్చు; ఎలాంటి పెనాల్టీలైనా వేయవచ్చు.

విదేశీ పీడను విరగడ చేసేందుకు ఉరకలేస్తున్న విప్లవ భారతానికి మాత్రమే కాక తెల్లవారితో సర్దుకుపోయి, లౌక్యంగా కార్యం సాధించాలని చెప్పే మితవాదులకు కూడా కొత్త శాసనం ఒళ్లు మండించింది. ప్రజల తీవ్రాందోళనను గుర్తించి ప్రభుత్వం వెనకడుగు వేయకపోతే లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో భారతీయ సభ్యులందరూ వాకౌట్ చేస్తే బాగుంటుందని మదన్ మోహన్ మాలవ్యా లాంటి పెద్దలు తలపెట్టారు. ఆ రోజుల్లో వాకౌట్ అనేది అనివార్య పరిస్థితుల్లో అరుదుగా వాడే నిరసన ఆయుధం. మిగతా సభ్యులు ఎందరు పాల్గొన్నా శ్రీనివాస శాస్త్రి కనుక కలిసి రాకపోతే ప్రయోజనం ఉండదు. ఎలాగైనా అయనను ఒప్పించే బాధ్యతను స్వామి శ్రద్ధానంద మీద పెట్టారు. ఆ సందర్భంలో కలిసినప్పుడే పై సంభాషణ జరిగింది.

ప్రజల స్వేచ్ఛను కిరాతకంగా కాలరాచేందుకు ఉద్దేశించిన నల్లబిల్లును ఎలాగైనా నిరోధించాలని తమ వంటివారు సర్వశక్తులూ ఒడ్డి చట్టసభ లోపలా బయటా పోరాడుతూంటే, నడమంత్రంగా ఊడిపడ్డ ఈ గాంధీ సత్యాగ్రహం గిత్యాగ్రహం అంటూ పనికిమాలిన ఆలోచనలు చేస్తున్నాడేమిటని శ్రీనివాస శాస్త్రి చికాకు. ఆయనకే కాదు; ఆ కాలాన జాతీయ జీవితంలో ప్రముఖ స్థానాల్లో ఉన్న వారెందరికో గాంధి అన్నా, అతడి చేదస్తాలన్నా చిన్నచూపు.

దానికీ బలమైన కారణాలున్నాయి. బెంగాల్ విభజన అనంతరం స్వదేశీ ఉద్యమం వెల్లువెత్తి విదేశీ పాలనకు వ్యోతిరేకంగా దేశమంతటా వేలాది యువతీ యువకులు ఏకదీక్షగా పోరాడుతూండగా... జాతీయ అలజడిని అణచివేయడానికి బ్రిటిష్ సర్కారు దారుణ దమననీతిని అనుసరిస్తున్న భయ విహ్వల స్థితిలో... మోహన్‌దాస్ గాంధి దక్షిణాఫ్రికాలో అదే బ్రిటిష్ ప్రభువుల ముందు సాగిలపడి అతి విధేయత ప్రకటించుకున్నాడు. విధేయతను నిరూపించుకునే తహతహలో 1906లో దక్షిణాఫ్రికాలో జులూ జాతీయుల తిరుగుబాటును తొక్కివేయటానికి తెల్లదొరతనానికి శాయశక్తులా సహాయం చేశాడు. ఇండియా నుంచి వచ్చి స్థిరపడ్డ వారికి అవమానకరమైన శాసనాలను తెగబడి చేసిన నాటాల్ గవర్నమెంటుకు బాసటగా తీండియన్ అంబులెన్స్ దళాన్ని పెట్టి ఆఫ్రికన్లను వేటాడటానికి తోడ్పడ్డాడు. రాజకీయ విముక్తి కోసం భారతీయులు పరితపించి, భీకర పోరాటం సాగిస్తున్న సమయంలో అదంతా అర్థంలేని ఆవేశం అయినట్టు గాంధి చులకన చేశాడు. 'ఎవరు పాలిస్తున్నారు అన్నది నాకు అనవసరం. ఎలా పాలిస్తున్నారు అన్నదే నాకు ముఖ్యం' అని 1908 అక్టోబర్ 9న ఆయన మద్రాసు

**యుద్ధకాలంలో వేల మందిని ఊచకోత కోసే ఘోర సంగ్రామంలో సైనికుల సేకరణకు అహింసా ప్రవక్త యథాశక్తిగా తెల్లవారికి అండదండలందించాడు. అదేమని అడిగితే - కష్టకాలంలో వారికి మనం సాయపడితే వారు మనకు కృతజ్ఞులై యుద్ధం కాగానే మనకు అడక్కుండానే ఉపకారాలు చేస్తారని ఊరించాడు. యుద్ధంలో గెలవగానే భారతీయులకు మెచ్చి మేకతోలు కప్పి పంచభక్ష్య పరమాన్నాలతో విందు చేస్తారని గాంధిలాంటి అమాయకులు అనుకుంటే తెల్లదొరతనం కంచం నిండా కరకు ఆంక్షల రాళ్లు వడ్డించింది.**

గవర్నరుకు రాశాడు. ఎంతటి సుపరిపాలన అయినా స్వపరిపాలనకు ప్రత్యామ్నాయం కాజాలదని మహామహా బ్రిటిష్ రాజనీతిజ్ఞులే ఘోషిస్తుండగా, ఇతగాడే మిటి – బాగా పాలిస్తే చాలు విదేశీ పెత్తనమైనా ఫరవాలేదు అంటున్నాడు – అని మన విజ్ఞులు సహజంగానే విసుక్కున్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పడుపుగత్తెల వ్యవహారం.. ఆధునిక నాగరికత అన్ని విధాల అరిష్టం.. వగైరా వెర్రిమొర్రి ఉపదేశాలతో గాంధి వెలువరించిన 'హింద్ స్వరాజ్' పుస్తకం ఆ రోజుల్లో మేధావి వర్గాల్లో పెద్ద పరిహాసం! టాల్‌స్టాయ్, థోరోల నుంచి అరువు తెచ్చుకున్న భావాలతో తాను గందరగోళంలో పడి ఇతరులను అయోమయంలోకి నెట్టటమే తప్ప భారత రాజకీయ రంగంలో వీస్తున్న గాలులు ఎలాంటివి, వాటి తాత్విక భూమిక ఏమిటి అన్న అవగాహన గాంధీకి లేదు. 'సత్యాగ్రహా'నికి తానే తండ్రిని; తానే గురువుని అని అహంకరించి తన వల్లే ప్రపంచానికి ఆ ఆయుధం దొరికినట్టు తెగ మురిసిన గాంధికి, దక్షిణాఫ్రికాలో తాను మొట్టమొదటి సత్యాగ్రహ ప్రయోగం చేయడానికి చాలామందే అరవిందఘోష్ అహింస, సహాయ నిరాకరణలను ప్రజా పోరాట సాధనాలుగా విడమర్చి ప్రవచించిన సంగతి తెలియదు.

ఆలోచనల సంగతి అలా ఉంచితే, జాతి హితాన్ని ఎలా సాధించాలన్న దగ్గరా గాంధికి, మిగతా జాతీయ ప్రముఖులకూ ఎప్పుడూ షష్టాష్టకమే. మొదటి ప్రపంచ యుద్ధంలో భారతీయుల సహకారం బ్రిటిషు వారికి అత్యవసరం కనుక దాని ఆసరాగా తీసుకుని, భృత్యాన్ని ఇరుకున పెట్టి కార్య సాధిద్దామని చాలామంది అంటే గాంధి ససేమిరా ఒప్పుకోలేదు. యుద్ధకాలంలో వేల మందిని ఊచకోత కోసే ఘోర సంగ్రామంలో సైనికుల సేకరణకు అహింసా ప్రవక్త యథాశక్తిగా తెల్లవారికి అండదండలందించాడు. అదేమని అడిగితే – కష్టకాలంలో వారికి మనం సాయపడితే వారు మనకు కృతజ్ఞులై యుద్ధం కాగానే మనకు అడక్కుండానే ఉపకారాలు చేస్తారని ఊరించాడు.

అదీ వట్టిదే అయింది. యుద్ధంలో గెలవగానే భారతీయులకు మెచ్చి మేకతోలు కప్పి పంచభక్ష్య పరమాన్నాలతో విందు చేస్తారని గాంధిలాంటి వారు ఆశిస్తే తెల్లదొరతనం కంచం నిండా కరకు అక్షల రాళ్లు వడ్డించింది. ఈ దాష్టీకాన్ని ఎలా ఎదుర్కోవాలా అనితల పండిన దిగ్గంతులు ఒకవంక బుర్రలు బద్దలు కొట్టుకుంటూంటే – ఈ గాంధి మళ్లీ ఒంటిచేత్తో సత్యాగ్రహం చేసి దేశాన్ని ఉద్ధరిస్తాననడమేమిటని శ్రీనివాసశాస్త్రి ఫిర్యాదు.

**సత్యాగ్రహ మంత్రం ఊహించిన దానికంటే బ్రహ్మాండంగా పని చేసింది. తెల్లవారి దుష్టపాలన అంటే రోతపుట్టి, స్వరాజ్యం కోసం ఆవురావురుమంటున్న లక్షలాది దేశభక్తులకు అది ప్రణవమైంది. దేశమంతటా గొప్ప కదలిక వచ్చింది. ముంబయి వారి అనుమతి తీసుకుని, వారు పెట్టిన కరకు షరతులకు లోబడి పలుచోట్ల సత్యాగ్రహ సభలు వెలిశాయి.**

శ్రద్ధానంద సన్యాసి తన చెంతకు రాగానే 'లీడర్' పత్రికలో ప్రచురించిన గాంధిగారి సత్యాగ్రహ ప్రతిజ్ఞను చూపించి, 'ఇది చూడండి. దీనిని నేను గట్టిగా వ్యతిరేకించాలనుకుంటున్నాను' అన్నాడు రైటానరబుల్' శాస్త్రి.

'దీన్ని బహిరంగపరిచే ముందు ఆయన మిమ్మల్ని సంప్రదించలేదా?'

'ఆహా! నాకే కాదు. దీని ప్రతిని వైస్రాయి, కౌన్సిల్ మెంబర్లు సహా అందరికీ పంపాడు. తాను అనే దానిలో తప్పుంటే తనను ఒప్పించమన్నాడు కూడా'

'మరింకేం? ఆయన అంటున్న దానిలో తప్పేముంది? మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలకు తగ్గట్టే మాట్లాడుతున్నాడు కదా? మీకు ఇష్టంలేకపోతే చేరకండి. కాని ఉద్యమాన్ని ఎందుకు వ్యతిరేకించటం?'

అవతలి పెద్ద మనిషి ఎంతకూ వినకపోయేసరికి చిర్రెత్తి 'ఇప్పటి దాకా అనుకోలేదు. కాని ఈ క్షణమే నిర్ణయించుకున్నాను. సత్యాగ్రహంలో నేనూ చేరబోతున్నాను' అని ప్రకటించాడు. శ్రద్ధానంద.

బయటికి వచ్చీరాగానే 'సత్యాగ్రహ శపథం మీద ఇప్పుడే సంతకం చేశాను. ధర్మయుద్ధంలో చేరుతున్నందుకు సంతోషిస్తున్నాను' అని గాంధిగారికి టెలిగ్రాం పంపాడు.

శ్రీనివాస శాస్త్రి లాంటి వారు గాంధి మార్గాన్ని ఎందుకు వ్యతిరేకించారు అన్నది చేదు అనుభవాలతో తలబొప్పి కట్టాకగానీ శ్రద్ధానందకు బోధపడలేదు.

సత్యాగ్రహ సైన్యంలో చేరే సమయానికి దాని సిద్ధాంతాలు, విధి విధానాలు ఏమిటన్నది ఆ స్వామికి తెలియవు. ఏ రకమైన శాసనాలు ఉల్లంఘించాలో నిర్ణయించే కమిటీ ముంబయిలో ఉంటుంది. ఒకరకంగా ఈ ఉద్యమమంతా ఒకేచోట కేంద్రీకృతమై నడుస్తుంది. శాసనోల్లంఘన సమర్థంగా సాగాలంటే స్థానిక కార్యకర్తలకు స్వేచ్ఛ ఉండాలి అని శ్రద్ధానంద తలచాడు. ముఖాముఖి మాట్లాడి అన్నీ తేల్చుకుందామని ముంబయి వెళ్లి 'ఇంతకీ మీరు ఏమి చేద్దమనుకుంటున్నారు?' అని మహాత్ముడిని అడిగాడు. పోలీసులకు ముందుగా తెలియపరచి నిషిద్ధ సాహిత్యాన్ని అమ్మాలని అనుకుంటున్నట్టు ఆయన చెప్పాడు. అలా చేస్తే అధికారులు ఫక్కున నవ్వుతారని శ్రద్ధానందకు అనిపించింది. తనకు తోచిన ప్రిపాదనలు కొన్ని మహాత్ముడి ముందు పెట్టాడు. 'పంచాయతీ న్యాయ స్థానాలను ప్రారంభిద్దాం. ఆ రకంగా బ్రిటిష్ కోర్టులను పైకి చెప్పకుండానే బహిష్కరిద్దాం. 1919 అక్టోబరులో ఖరీఫ్ వసూళ్లనాటికి కనీసం పది జిల్లాలను భూమిశిస్తులు, పన్ను చెల్లింపుల నిరాకరణకు సిద్ధం చేద్దాం. నా వరకు నేను పంజాబ్‌లో పది జిల్లాలను తయారుచేయగలను. గుజరాత్‌లో మీరు ఇంకో ఐదు జిల్లాలను సిద్ధం చేయండి చాలు. దేశమంతటా గొప్ప ప్రభావం పడుతుంది' అని ఉత్సాహపడుతూ సలహా ఇచ్చాడు.

దానికి మహాత్ముడు ఏమన్నాడు?

Mahatmaji smiled and said, "Bhai Saheb! you will acknowledge that I am in expert in Satyagraha business. I know what I am about". There could be no gain saying the fact and I bowed my head to his decision.

[*Inside Congress, Swami Shraddhanand*, PP.50-51]

(మహాత్మాజీ చిరునవ్వు నవ్వి 'భాయి సాహెబ్! సత్యాగ్రహ వ్యవహారంలో నేను నిపుణుడిని అని మీకు చెప్పక్కర్లేదు. ఏమి చేయాలో నాకు తెలుసు' అన్నారు. ఇక చేసేది లేక ఆయన నిర్ణయానికి నేను తలవంచాను.)

బ్రిటిషు సామ్రాజ్యానికి తాను ఎంత విధేయుడు అయినా, యుద్ధకాలంలో హోంరూల్ లాంటి డిమాండ్లతో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టటం తనకు ఇష్టం లేకపోయినా, అధికారులు నిరంకుశంగా వ్యవహరిస్తే సహించరాదని గాంధిగారి అభిప్రాయం. అందుకే అధికార దుర్వినియోగానికి ఆస్కారం ఉన్న రౌలట్ సిఫారసులను ఆయన వ్యతిరేకించాడు. వాటికి కనుక శాసన రూపం ఇస్తే సత్యాగ్రహానికి దిగుతానని హెచ్చరించాడు. వైస్రాయిని కలిసి ఎన్నివిధాల చెప్పినా, ప్రభుత్వం ఆయన బెదిరింపును లక్ష్యపెట్టలేదు. 1919 మార్చి 18న ఒక రౌలట్ బిల్లుకు వైస్రాయ్ ఆమోదం తెలిపాడు.

వెంటనే గాంధి కూడా రంగంలోకి దిగాడు. వల్లభ్‌భాయ్ పటేల్, సరోజినీదేవి లాంటి 20 మంది ప్రముఖులను సమావేశపరచి ముంబయిలో సత్యాగ్రహ సభ స్థాపించాడు. దానికి అధ్యక్షుడు గాంధీజీయే. కేంద్ర స్థానం ముంబయి. అక్కడి ప్రధాన సభ అనుమతి, ఆమోదం లేనిదే స్థానిక సత్యాగ్రహ కమిటీ ఏదీ అడుగు ముందుకు వేయటానికి వీల్లేదు. క్రమశిక్షణ కాపాడాలంటే ఆ కట్టడి అవసరమని మహాత్ముడు చెప్పాడు. రౌలట్ శాసనానికి వ్యతిరేకంగా మార్చి 30 ఒక్కరోజు దేశమంతటా పనులు మాని, వ్యాపార, విద్యా సంస్థలు కట్టేసి శాంతియుతంగా హర్తాళ్ జరపాలని పిలుపిచ్చాడు.

సత్యాగ్రహ మంత్రం ఊహించిన దానికంటే బ్రహ్మాండంగా పని చేసింది. తెల్లవారి దుష్పాలన అంటే రోతపుట్టి, స్వరాజ్యం కోసం అవురావురుమంటున్న లక్షలాది దేశభక్తులకు అది ప్రణవమైంది. దేశమంతటా గొప్ప కదలిక వచ్చింది. ముంబయి వారి అనుమతి తీసుకుని, పలుచోట్ల సత్యాగ్రహ సభలు వెలిశాయి.

రాజధాని ఢిల్లీ సంగతి సరేసరి. స్వామి శ్రద్ధానంద పూనికతో ఎం.ఎ. అన్సారీ అధ్యక్షతన సత్యాగ్రహ సభ ఏర్పాటైంది. వాడవాడలా చిన్నాపెద్దా మీటింగులు జరిగాయి. ఆర్య సమాజ్ నేతలు, మహమ్మదీయ మౌల్వీలు పక్కపక్కన కూచుని సత్యాగ్రహ సందేశం జనానికి వినిపించారు. అనుకున్న ప్రకారం మార్చి 30న హర్తాళ్ జరిపించటానికి సకల సన్నాహాలు జరిగాయి. మహాత్ముడు మనసు మార్చుకుని హర్తాళ్‌ను చివరి నిమిషంలో ఏప్రిల్ 6కు వాయిదా వేశాడు. ఆ కబురు ఢిల్లీకి ఆలస్యంగా చేరింది. ఆలోపే మార్చి 30 వచ్చింది. ముందుగా నిర్ణయించినట్టు చరిత్రాత్మకమైన హర్తాళ్ జరిగింది. ఎలాగంటే...

ప్రజలు స్వచ్ఛందంగా స్పందించారు. దుకాణాలు, పాఠశాలలు, కళాశాలలు అన్నీ కట్టేశారు. ఆ రోజు వీధుల్లో టాంగాలు కూడా తిరగలేదు. జనజీవితం పూర్తిగా స్తంభించింది.

రాజధానిలో ఈ ధిక్కారానికి తెల్లదొరతనం రెచ్చిపోయింది. పోలీసులను, గూర్ఖా రెజిమెంట్లను, సాయుధ శకటాలను భారీగా మోహరించి, ప్రజల మీదికి ఉసికొలిపింది. ఢిల్లీ రైల్వేస్టేషన్ దగ్గర, చా?ందినీ చౌక్‌లో పోలీసులు జనాన్ని నిష్కారణంగా చితకబాదారు. గూర్ఖా సైనిక దళాలు పిచ్చెత్తినట్టు మిషన్‌గన్లను కాల్చి పలువురి ప్రాణాలు తీశాయి. ఈ కబురు తెలిసి స్వామి శ్రద్ధానంద హుటాహుటిన వెళ్లేసరికి చాందినీ చౌక్ ప్రాంతం రణరంగంలా ఉంది. తూటాలు తగిలి కొందరు రోడ్డుమీద పడి ఉన్నారు. కొందరు నెత్తురోడుతూ గిలగిల లాడుతున్నారు. వేల జనం పోగయ్యారు. అడుగు ముందుకేస్తే కాల్చేస్తామంటూ భద్రతాబలగాలు గర్జిస్తున్నాయి. పొలికేకలతో, ఆర్తనాదాలతో, బూట్ల చప్పుళ్లతో, తుపాకి మోతలతో పరిస్థితి మహాభీభత్సంగా ఉంది.

స్వామీజీ రివ్వన వెళ్లి గూర్ఖా దళానికీ జనానికీ మధ్య నిలబడ్డాడు. ప్రశాంతంగా ఉన్న ప్రజల మీద ఎందుకు కాల్పులు చేస్తున్నారని గద్దించాడు. వెంటనే ఆయన మీదికి రెండు రైఫిళ్లు లేచాయి. తూట్లు పొడుస్తాం అని పొగరుగా అరిచారు గూర్ఖాలు.

స్వామీజీ బెదరలేదు. వెనక్కి తగ్గలేదు.

"నిలబడే ఉన్నా, కాల్చండిరా నన్ను" అంటూ రొమ్ము చూపించాడు.

వెంటనే ఆయన మీదికి తింకో ఏనిమిది రైఫిళ్లు లేచాయి. గురిచూసి ట్రిగ్గర్ నొక్కడమే తరువాయి. వద్దువద్దంటూ చుట్టూ జనం, హాహాకారాలు చేస్తూ ముందుకు దూసుకురాబోయారు. స్వామి చెయ్యెత్తి వారించాడు. ఎలాంటి పరిస్థితి ఎదురైనా సహనం కోల్పోమని మీరు ప్రమాణం చేశారు. మరచిపోకండి అని ఖంగున పలికాడు. 'మీరెందుకు చావాలి, మేమే చచ్చిపోతాం' అని జనం ఉద్వేగంగా అనసాగారు. తుపాకులు స్వామి ఎదకు గురిపెట్టే ఉన్నాయి. కాని కాల్చేందుకు సైనికులకు చేతులు రాలేదు.

అలా మూడు నిమిషాలు గడిచాక యూరోపియన్ ఆఫీసరు అటుకేసి గుర్రంమీద వచ్చాడు. పరిస్థితిని గమనించి సైనికులకు సైగ చేశాడు. సాయుధ బలగాలు పక్కకు తప్పుకుని తోవ ఇచ్చాయి. స్వామి శ్రద్ధానంద వెన్నంటి జన సమూహం ముందుకు సాగిపోయింది.

ఆనాడు పోలీసు కాల్పుల్లో మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటించే సందర్భంలోనే జరిగింది. మొదటి అధ్యాయంలో చెప్పుకున్న 'మసీదులో వేదమంత్రం' ముచ్చట.

– ఎం.వి.ఆర్. శాస్త్రి


**सभा के नए प्रकाशन**

**वैदिक नित्य कर्म विधि**

**और**

**संस्कार विधि**

**पुस्तक विमोचन समारोह**

१६ अगस्त २०१५, रविवार के दिन सायं ४-३० बजे

वैदिक नित्य कर्म विधि और संस्कार विधि

(हिन्दी संस्करण)

पुस्तकों का विमोचन समारोह होगा

स्थान : पंडित नरेन्द्र भवन, राजमोहल्ला, हैदराबाद

मुख्य वक्ता : श्री पोतुरी वेंकटेश्वर रावजी, डॉ. टी.वी. नारायण जी,

अध्यक्षता श्री विट्ठल राव जी प्रधान सभा

संयोजक श्री हरिकिशन वेदालंकार जी मंत्री सभा

## శ్రావణ మాస వేద ప్రచారము

### ఆర్య సమాజ్ న్యూబోయిన్‌పల్లి, సికింద్రాబాద్

**1939లో వ్యవస్థాపిత శాఖ**

1-9-137 & 138, పెద్దాతోకట్ట,

న్యూబోయిన్‌పల్లి, సికింద్రాబాద్, తెలంగాణ.

**శ్రావణి వేదప్రచారం:**

ఆగస్టు 14-08-2015 నుండి సెప్టెంబర్ 13-09-2015 వరకు

ఉ॥ 6.00 గం॥ల నుండి ఉ॥ 7.00 గం॥ల వరకు

**అందరూ ఆహ్వానితులే**

| ప్రధాన్ | కోశాధికారి | కార్యదర్శి |
|---|---|---|
| **శ్రీ వరుణ్‌రాజ్** | **శ్రీ అంజిరెడ్డి** | **శ్రీ బృహస్పతి** |
| ఉప ప్రధాన్ | సహకార్యదర్శి | |
| **శ్రీ జయవీర్** | **శ్రీ వేదకుమార్** | |

### పూర్ణాహుతి

తేది:13-09-2015

ముఖ్య అతిథి: శ్రీ ప్రొ॥ విఠల్ రావు ఆర్య గారు ప్రధాన్

శ్రీ హరికిషన్ వేదాలంకార్ గారు, మంత్రి

ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన హరిత విప్లవంలో భాగముగా సభాధ్యక్షులు మరియు సభామంత్రి చేతుల మీదుగా మొక్కలు నాటెదము. వివరములకు సంప్రదించగలరు : 9652669732

## श्रावण मास वेद प्रचार

आर्यसमाज न्यू बोइनपल्ली, सिकिन्द्राबाद, तेलंगाना

### १९३९ में व्यवस्थापित शाखा

१-९-१३७, १३८ पेद्दा तोकट्टा

न्यू बोइनपल्ली, सिकिन्द्राबाद, तेलंगाना

**श्रावणी वेदप्रचार :**

अगष्ट १४-०८-२०१५ से सेप्टंबर १३-०९-२०१५ तक

प्रातः ६.०० बजे से प्रातः ७.०० बजेतक

**सभी लोग आमन्त्रित है**

| प्रधान | कोशाध्यक्ष | कार्यदर्शि |
|---|---|---|
| **श्री बरुणराज** | **श्री अंजिरेड्डि** | **श्री बृहस्पति** |
| उपप्रधान | | सहकार्यदर्शि |
| **श्री जयवीर** | | **श्री वेदकुमार** |

**विवरण के लिए सम्पर्क कीजिए** **सेल : ९६५२६६९७३२**

### पूर्णाहुति

**दिनांक : १३-०९-२०१५ के दिन रविवार होगा**

इसके साथ साथ तेलंगाना सरकार द्वारा प्रवेश किए गए हरित विप्लव में सभा प्रधान श्री प्रो. विठ्ठलराव आर्य जी और सभा मंत्री श्री हरिकिशन वेदालंकार जी पौधे लगायेंगे और समयनुसार

...पृ. ९ का शेष

मनुश्य को इन वस्तुओं की परम आवष्यकता होगी। बिना इसके उसका काम नहीं चलेगा। उसने षरीर के अन्दर हमारे लिए मन व बुद्धि भी बनाई है। यदि ईष्वर को बुद्धि बनाने का ज्ञान था तो उसे यह ज्ञान तो अवष्य ही था कि मनुश्य मुंह से बोलेगा, कान से सुनेगा तो उसे भाशा की आवष्यकता भी होगी। भाशा के साथ–साथ उसे ज्ञान की भी आवष्यकता है जिससे वह सत्य व असत्य का निर्धारण कर सत्य को ग्रहण व असत्य को त्याग कर सके। अतः ईष्वर ने ही सश्टि के आरम्भ में भाशा के साथ ज्ञान भी मनुश्यों को प्रदान किया था। इस ज्ञान को देने की ईष्वर की प्रणाली वही है जिसका प्रकाष महर्शि दयानन्द सरस्वती ने सत्यार्थ प्रकाष आदि ग्रन्थों में किया है तथा इस लेख के पूर्व भाग में किया गया है। यदि ईष्वर भाशा व वेदों का ज्ञान नहीं देता तो उसका सश्टि व प्राणी–मात्र की रचना करना व्यर्थ हो जाता। जो लोग कहते हैं कि ईष्वर ने भाशा व वेदों का ज्ञान नहीं दिया, हमें लगता है कि वह लेग स्वयं को विज्ञ व ईष्वर को मूर्ख समझते हैं। आत्मा नित्य व अनादि है। हमारे अनन्त व असंख्य जन्म व्यतीत हो चुके हैं। हम प्रायः सभी जीव–योनियों में अनेकों–अनेक बार रहे हैं। अनेक बार हमारा मोक्ष भी हुआ है। यह वेद भी, हम जब–2 मनुश्य बने, उनमें से अधिकांष योनियों में हमने सुनें, देखें, व पढ़ें हैं। आज फिर इन्हें देखने का सुअवसर परमात्मा व महर्पि दयानन्द की कष्या से प्राप्त हुआ है। हमें पूरी तन्मयता से वेदों का अध्ययन कर तथा मन्त्रार्थों में निहित रहस्यों को जानकर उनके अनुरूप अपना आचरण बनाकर व इसके साथ–साथ ध्यान–चिन्तन व ईष्वर की उपस्थिति का अनुभव कर, इस जीवन को सार्थक बनाना चाहिये। अन्य प्रकार से जीवन जीनें में ऐन्द्रिक, भौतिक व विपय सुख तो मिलेगा, परन्तु उससे आत्मा सुखी कदापि नहीं होगा। आत्मा की अवहेलना आगे चलकर महंगी पड़ेगी। इसका कारण यह है कि प्रत्येक सुख में कई दुःख जुड़े रहते हैं। सुखों की प्राप्ति में पुरूशार्थ कर धन व साधन प्राप्त करने में दुःख, सुखों के भोगने के बाद फिर पूर्व की स्थिति आने पर दुःख तथा सुख का परिणाम दुःख होता ही है। अधिक सुख भोगने से इन्द्रियों व षरीर के षिथिल पड़ने व रोग आदि के होने से भी दुःख होता है जिसे परिणाम दुःख कहते हैं। अतः मित्रों, सावधान, आत्मा को जानों, पहचानों, ईष्वर की भक्ति, उपासना को अपना कर आत्मा को संतश्प्त व सन्तुश्ट कर जीवन को सफल करो।

शेष अगले अंक में

फो न:09412985121

# ఆహ్వానము

## ఆర్య ప్రతినిధి సభ ఆం.ప్ర. తెలంగాణ

మహర్షి దయానందమార్గము, సుల్తాన్‌బజార్, హైదరాబాద

అధ్వర్యంలో

ఆర్యసమాజము ఆర. పీ. రోడ, సికంద్రాబాద్

సౌజన్యంతో

**జంటనగరాల ఆర్య సమాజముల**

## సామూహిక శ్రావణి ఉపాకర్మ పర్వము

**మరియు**

## ఆర్య సత్యాగ్రహ బలిదాన దినము

తేది 29-8-2015 శనివారము ఉ॥ 9-00గం॥ల నుండి

ఆర్య ప్రతినిది సభ ఆం.ప్ర.-తెలంగాణ మహర్షి దయానంద మార్గము సుల్తాన్ బజార్ హైద్రాబాద్ ఆధ్వర్యంలో ఆర్యసమాజము ఆర. పీ. రోడ, సికంద్రాబాద్ **వారి సౌజన్యంతో** జంటనగరాల ఆర్య సమాజాల సామూహిక శ్రావణి ఉపాకర్మ పర్వము మరియు ఆర్య సత్యాగ్రహ బలిదాన దినము (శ్రావణి పూర్ణిమ) తేది 29-8-2015 శనివారము నాడు నిర్వహించబడును కావున ఆర్య బంధువులందరిని కుటుంబ సమేతంగా సాదరముగా ఆహ్వానిస్తున్నాము. అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమమును జయప్రదము చేయగలరని మనవి. ఈ కార్యక్రమములో స్వామి శ్రాద్ధానంద్ గారి గురించి తెలుగులో ఎం.వి.ఆర్. శాస్త్రి గారు ద్వారా రాసిన పుస్తక సందర్భములో శాస్త్రి గారికి సన్మానము చేయబడును. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా శ్రీ పొత్తూరి వెంకటేశ్వర్ రావు గారు, శ్రీ బి. నర్సింగ్ రావు గారు, శ్రీ సి.హెచ్. రాజేశ్వర్ రావు గారు మరియు శ్రీ యం.వి.ఆర్. శాస్త్రి గారు ఆహ్వానింపబడినారు. ఆర్య సత్యగ్రహ అమరవీరులకు మరియు నైజాం కాలములో అమరులైన వీరులకు శ్రద్ధాంజలి ఘటించెదము కావున తామెల్లరు సకుటుంబముగా విచ్చేసి కార్యక్రమమును జయప్రదము చేయగలరని మనవి.

యజ్ఞబ్రహ : గౌ॥ ఆచార్య వసుధాశాస్త్రి గారు,
ఆచార్య అరవింద శాస్త్రిగారు,
: గౌ॥ ప్రియదత్త గారు

ముఖ్య అతిథి : పొత్తూరి వెంకటేశ్వర్ రావు గారు,
శ్రీ బి. నర్సింగ్ రావు గారు,
శ్రీ సి.హెచ్. రాజేశ్వర్ రావు గారు
శ్రీ యం.వి.ఆర్. శాస్త్రి గారు

అధ్యక్షత : గౌ॥ విఠల్‌రావు ఆర్య ప్రధాన్ ఆర్య ప్రతినిధి సభ

విధ్వాంసులు : డా॥ టి.వి. నారాయణ గారు, ఉపప్రధాన్
: శ్రీ హరికిషన్ వేదా లంకార్, మంత్రి
: శ్రీ వెంకట్ రఘురాములు గారు

సంయోజకులు : శ్రీ లక్ష్మణ్ సింగ్ గారు
ఉప ప్రధాన్ ఆర్య ప్రతినిధి సభ

భజన్ : భజన్ మండలి

వందన సమర్పణ : ఆర్యసమాజము ఆర్.పి. రోడ్, సికింద్రాబాద్

**భవదీయులు**

| ప్రధాన్ మంత్రి | ప్రధాన్ మంత్రి |
|---|---|
| ఆర్యసమాజము, ఆర్.పి. రోడ్, సికింద్రాబాద్. | ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ |

ठ

## आर्य प्रतिनिधि सभा आ.प्र.- तेलंगाना

**के तत्वावधान मे**

**आर्य समाज आर. पी. रोड, सिकंदराबाद के सौजन्य से**

**नगर द्वय की आर्य समाजों का**

## सामूहिक श्रावणी उपाकर्म पर्व एवं

## आर्य सत्याग्रह बलिदान दिवस

**दिनांक : २९-०८-२०१५ शनिवार**

**प्रातः ९-०० बजे से**

**स्थान : आर्य समाज आर.पी. रोड, विद्यालय प्रांगण**

आर्य प्रतिनिधि सभा आ.प्र.-त्तेलंगाना, हैदराबाद के तत्वावधान में आर्य समाज आर.पी. रोड, सिकंदराबाद के सौजन्य से नगर द्वय की आर्य समाजों का सामूहिक श्रावणी उपाकर्म पर्व एवं आर्य सत्याग्रह बलिदान दिवस प्रति वर्ष की भांति इस वर्ष भी दिनांक : २९-०८-२०१५ शनिवार के दिन आर्य समाज आर.पी. रोड, विद्यालय प्रांगण मनाया जा रहा है। सभी आर्य बन्धु सपरिवार पधारकर कार्यक्रम को सफल बनाएं। इस अवसर पर स्वामी श्रद्धानन्दजी पर तेलुगु में श्री एम.वी.आर. शास्त्री जी द्वारा लिखि गई पुस्तक के संदर्भ में श्री शास्त्रीजी का सम्मान किया जाएगा । इस अवसर पर आर्य सत्याग्रह एवं निजाम के काल के अत्याचारों का डट कर विरोध करने वाले शहिदों को श्रद्धांजलि दी जाएगी । इसमें श्री पोत्तुरी वेंकटेश्वर रावजी, श्री बी. नर्सिंग राव जी, श्री सी.एच. राजेश्वर रावजी एवं वैदिक विद्वान आमंत्रित है।

यज्ञ ब्रह्मा : आचार्या वसुधा शास्त्री जी,
: आचार्य अरविंद शास्त्री जी
: श्री प्रियद्दत शास्त्री जी

मुख्य अतिथि : श्री पोत्तुरी वेंकटेश्वर रावजी,
श्री बी. नर्सिंग राव जी,
श्री सी.एच. राजेश्वर रावजी,
श्री एम.वी.आर. शास्त्रीजी

अध्यक्षता : श्री विठ्ठलराव आर्य प्रधान सभा

भाग लेने वाले विद्वान : डॉ. टी.वी. नारायण जी, उप प्रधान सभा
: श्री हरिकिशनजी वेदालंकार मंत्री सभा

संयोजक : श्री लक्ष्मण सिंह जी उप प्रधान सभा

भजन : भजन मंडली

धन्यवाद : आर्यसमाज, आर.पी. रोड, सिकंदराबाद

भवदीय

| प्रधान मंत्री | प्रधान मंत्री |
|---|---|
| आर्य समाज | आर्य प्रतिनिधि सभा |
| आर.पी. रोड सिकंदराबाद, | सुल्तान बाजार, हैद्राबाद |

सार्वदेशिक सभा की अन्तरंग सभा में लिया गया महत्त्वपूर्ण निर्णय

## पर्यावरण शुद्धि के लिए सारे देश में

# पेड़ लगाने का अभियान चलायेगा आर्य समाज

**सभा प्रधान स्वामी आर्यवेश जी और सभा मंत्री प्रो. विट्ठलराव आर्य जी ने**

**समस्त आर्य समाजों के पदाधिकारियों, गुरुकुलों के संचालकों, शिक्षण संस्थाओं तथा युवा संगठनों से अधिक से अधिक वृक्ष लगाने का आह्वान किया**

विगत 9 जुलाई, 2015 को सम्पन्न हुई सार्वदेशिक आर्य प्रतिनिधि सभा की अन्तरंग सभा में एक महत्त्वपूर्ण निर्णय लिया गया जिसमें पर्यावरण सुरक्षा की दृष्टि से सारे देश में अधिक से अधिक पेड़ लगाने का लक्ष्य रखा गया है। इस महत्त्वपूर्ण निर्णय के क्रियान्वयन के लिए सार्वदेशिक सभा के यशस्वी प्रधान स्वामी आर्यवेश जी और सभा मंत्री प्रो. विट्ठलराव आर्य जी ने संयुक्त रूप से समस्त आर्यों, आर्य समाज के पदाधिकारियों, गुरुकुलों, संन्यासियों, वानप्रस्थियों तथा अन्य संस्थाओं से अपील की है कि सब मिलकर पूरे देश में अधिक से अधिक वृक्ष लगाने के लक्ष्य की पूर्ति हेतु अपने-अपने स्तर पर सक्रिय हो जायें।

स्वामी जी ने कहा कि आज सारे विश्व में पर्यावरण का संतुलन बिगड़ रहा है। अमेरिका जैसे देश भी इस पर्यावरण असंतुलन से चिन्तित दिखाई दे रहे हैं। आज पर्यावरण की जो विकराल समस्या हमें दिखाई पड़ रही है उसके तीन मुख्य कारण है 1) वायु प्रदूषण, 2) जल प्रदूषण, 3) ध्वनि प्रदूषण। इन प्रदूषणों में सबसे मुख्य है वायु प्रदूषण। विश्व का पर्यावरण ही प्रदूषित होगा तो मनुष्य का शारीरिक, आत्मिक, मानसिक विकास भी प्रभावित होगा। यह समस्या पूरे मानव समाज और विश्व की ज्वलंत समस्या बन चुकी है। यदि हम अपने खेतों और वनों पर ही ध्यान केन्द्रित करें तो पायेंगे कि वनों के अन्धा धुन्ध कटाई से ऋतुयें



बदल रही हैं वर्षा प्रभावित हो रही है, नदियाँ प्रभावित हो रही हैं। वायु प्रदूषण के कारण प्रकृति का सौन्दर्य उसकी क्षमता, उसकी उपयोगिता जिस पर हमारा जीवन आश्रित है धीरे-धीरे नष्ट होता जा रहा है। इसे रोकना अत्यन्त आवश्यक है।

वैज्ञानिकों ने भी यह स्वीकार किया है कि यज्ञ, प्रदूषण को दूर करने में सबसे उपयोगी है आर्य समाजों ने यज्ञ की परम्परा को जीवित रखा हुआ है। यज्ञ में सुगन्धित वनस्पतियाँ, औषधियाँ, स्वास्थ्यप्रद अनाज और शक्कर आदि को मिश्रित कर आहुतियाँ दी जाती हैं जिनसे वायुमण्डल शुद्ध होता है। इसी प्रकार हमारे वृक्ष और वनस्पतियाँ भी वायु मण्डल को शुद्ध करने में अत्यन्त सहायता प्रदान करते हैं। क्योंकि वृक्ष दूषित वायु को में ग्रहण करते हैं और उसी को दिन में सूर्य किरणों के समक्ष शुद्ध वायु में परिवर्तित कर वायु मण्डल में छोड़ देते हैं। अतः वृक्षों का होना अत्यन्त आवश्यक है। स्वामी जी ने कहा कि देश की धरती को पेड़-पौधे लगाकर हराभरा किया जायेगा और इसीलिए अधिक से अधिक वृक्ष लगाने का लक्ष्य रखा गया है। स्वामी जी ने कहा कि प्रत्येक आर्य समाज अपने क्षेत्र में पेड़ लगाने का अभियान चलाये। अधिक से अधिक पेड़ लगाने से सारी दुनिया का उपकार होगा।

स्वामी जी ने कहा कि आर्य समाज का मुख्य पर्व श्रावणी आ रहा है, अतः जहाँ हम स्वाध्याय पर बल दें, आर्य समाजों में उपदेश और गोष्ठियाँ करने पर बल दें वहीं इस पर्व के आने तक वृक्षारोपण पर भी विशेष ध्यान केन्द्रित करें और आम जनता को प्रेरित करें कि वह भी अधिक से

Date of Publication 2nd & 17th of every Month, Date of posting 3rd and 18th of every month
आर्य जीवन 03-08-2015 Registered-Reg. No. HD/783/2015-17 RNI.No.52990/93

ఆర్య జీవన్
హిందీ-తెలుగు ద్విభాషా పక్ష పత్రిక
ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ, D.No. 4-2-15
మహర్షి దయానంద మార్గము సుల్తాన్ బజార్, హైదరాబాద్-95,
Phone No. 040-24753827, 66758707, Fax: 040-24557946
సంపాదకులు - విఠల్‌రావు ఆర్య ప్రధాన్ సభ

अधिक पेड़ लगायें। पर्यावरण सुरक्षा के लिए अधिक से अधिक पेड़ लगाना अत्यन्त आवश्यक है। आर्य समाज का प्रत्येक सदस्य यह संकल्प करे कि वह कम से कम 10 वृक्ष अवश्य लगायेगा या औरों को प्रेरित करके लगवायेगा। जितनी आर्य समाज की संस्थायें हैं चाहे वह गुरुकुल हैं, आश्रम हैं, विद्यालय हैं वे सभी विशेष रूप से वृक्ष लगाने का अभियान चलायें यदि आर्य समाज का प्रत्येक सदस्य एवं कार्यकर्ता इस दिशा में सक्रिय और प्रयत्नशील हो गया तो मैं दावे के साथ कह सकता हूं कि करोड़ों वृक्ष अकेले आर्य समाज के प्रयास से लगाये जा सकेंगे और यह प्रयास विशेष रूप से पर्यावरण महायज्ञ के रूप में समझा जायेगा। पेड़ लगाना भी अपने आपमें एक बहुत बड़ा यज्ञ है इसलिए हम सभी इस दिशा में प्रयत्न करें और जहां-जहां भी ऐसा अभियान चले वे अपना समाचार सभा में अवश्य भेज दें ताकि उसे **'वैदिक सार्वदेशिक'** और **आर्य जीवन** पत्रिका में प्रकाशित किया जा सके जिससे इस अभियान से और लोग भी प्रेरणा ले सकें।

## एक पौधा लगाएं, क्योंकि...
### 50 साल में एक पेड़ हमारे इतने काम आता है

**17.50 लाख** रुपए की ऑक्सीजन का उत्पादन

**41 लाख** रुपए के पानी की रिसाइक्लिंग।

**300 पेड़ मिलकर खत्म** कर सकते हैं एक वयस्क व्यक्ति द्वारा जीवन भर में फैलाए गए प्रदूषण को

**35 लाख** रुपए के वायु प्रदूषण का नियंत्रण

**3% के** लगभग तापमान कम करता है।



**3 किलो** कार्बनडायआक्साइड सोखता है हर साल

**18 लाख** रुपए के जमीन के कटाव खर्च पर रोक

**7 औषधीय पौधे अवश्य लगाए**
**7 वृक्ष लगाकर जीवन का कर्ज चुकाए**

**छुट्टियों में यह भी कर लें :** घूमने-फिरने तो आप जाते ही हैं। बस साथ में निम्बोली (नीम का फल), आम, जामुन या ऐसे ही बीज ले जाएं और रास्ते में जो जगह आपकी यादगार या पसंद की जगह हो वहां इन्हें फेंकते चलें। बारिश आएगी तब देखना कि आपके बीजों से वृक्ष और फिर वृक्षों से वन-जंगल समृद्ध होते जाएंगे।

hindkush.in से साभार

THE VIEWS & THE NEWS PUBLISHED IN THIS ISSUE MAY NOT NECESSARILY BE AGREEABLE TO THE EDITOR
*Editor*: VithalRao Arya • acharyavithal@gmail.com

సంపాదకులు : విఠల్‌రావు ఆర్య, ప్రధాన్ ఆర్యప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ సుల్తాన్‌బజార్, హైదరాబాదు-95 Ph.No. 24753827,Email : acharyavithal@gmail.com
संपादकः श्री विठ्ठल राव आर्य प्रधान सभा ने सभा की ओर से आकृति प्रेस चिक्कडपल्ली में मुद्रित करवा कर प्रकाशित किया।
प्रकाशकः आर्य प्रतिनिधि सभा आं.प्र.-तेलंगाना सुल्तान बाज़ार, हैदराबाद तेलंगाना-९५

SCANNED
13 AUG 2015
Name.................